క్లుప్తంగా

విద్యార్థిని షఫియాకు ఎమ్మెల్యే అభినందనలు



విద్యార్థిని షఫియాను అభినందిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

దేవరపల్లి: ఈ ఏడాది టెన్త్ పరీక్షల్లో 561 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచిన యాదవోలు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని షేక్ షఫియాను గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అభినందించారు. మంగళవారం దేవరపల్లిలోని తన క్యాంపు కార్యాలయానికి వచ్చిన షఫియాకు ఆయన పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ మండల శాఖ అధ్యక్షులు షేక్ ముస్తాఫా, ఉప సర్పంచ్ ఆరేటి సూర్యనారాయణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

చాగల్లు: జగనన్న కాలనీలను మోడల్ కాలనీలుగా అభివృద్ధి చేసేందుకు లబ్ధిదారులు కూడా సహకరించాలని ఎంపీడీవో బి.రాంప్రసాద్ కోరారు. ఆయన మంగళవారం చాగల్లు, బ్రాహ్మణగూడెం, కలవలపల్లి గ్రామాల్లోని జగనన్న కాలనీలను సందర్శించారు. మూడు చోట్లా లబ్ధిదారులతో ఆయన సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన గృహాల నిర్మాణాలు త్వరతగతిన పూర్తి చేయడానికి సహకరించాలని వారికి సూచించారు. కాలనీలలో నీటి సదుపాయానికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. లబ్ధిదారులకు కోసం సిమెంట్, ఐరన్, ఇసుక, ఇతర గృహోపకరణాలను అందుబాటులో ఉంచామన్నారు. హౌసింగ్ ఏఈ వెంకటరమణ, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమమే లక్ష్యంగా జగన్ పాలన



మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న హోం మంత్రి తానేటి వనిత

- హోం మంత్రి తానేటి వనిత
- ఔరంగాబాద్‌లో గడపగడపకూ..

కొవ్వూరు: ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. కొవ్వూరు పట్టణంలోని 15వ వార్డు ఔరంగాబాద్‌లో మంగళవారం రాత్రి ఆమె గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దళిత బాంధవుడు బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మంత్రి వనిత పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. వారి సమస్యలు తెలుసుకుంటూ, వాటికి పరిష్కార మార్గాలు చూపుతూ ముందుకు సాగారు. పార్టీలకు కుల,మతాలకు అతీతంగా సంక్షేమ పథకాల ద్వారా అర్హులకు లబ్ధి చేకూరుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఆమె కోరారు.కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు, వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ అధ్యక్ష, గౌరవాధ్యక్షులు రుత్తల భాస్కరరావు, నగళ్లపాటి శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు

ఉండ్రాజవరం: ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్‌లో భాగంగా మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గైనకాలజిస్టు అయేషాబేగం వారికి పరీక్షలు చేసి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈ పీహెచ్‌సీ వైద్యుడు ఆర్‌ఎస్‌ఎస్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ గర్భిణులకు ప్రతి నెలా తొమ్మిదో తేదీన పరీక్షలు నిర్వహించి, హైరిస్క్ ఉన్నవారిని గుర్తించి, అవసరమైన చికిత్స అందిస్తామన్నారు. పీహెచ్‌సీ రెండో వైద్యాధికారి ఉషాదేవి మాట్లాడుతూ పీహెచ్‌సీలో ప్రసవించిన తల్లులకు జననీ సురక్ష యోజన కింద పోషకాహారం నిమిత్తం రూ.1000 ఇస్తారన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఎం.సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.



ఉండ్రాజవరం పీహెచ్‌సీలో గర్భిణులకు పరీక్షలు చేస్తున్న డాక్టర్ అయేషాఖాన్

స్థిరీకరణ నిధి నుంచి రైతులకు పరిహారం

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- కృష్ణంపాలెం వద్ద రోడ్డుపై ఆరబోసిన ధాన్యం పరిశీలన

దేవరపల్లి: రబీలో పంట నష్టపోయిన రైతులకు స్థిరీకరణ నిధి నుంచి ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకుంటుందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తెలిపారు. మండలంలోని కృష్ణంపాలెం వద్ద రోడ్డుపై ఆరబోసిన ధాన్యాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరుగుతున్నాయని, రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందన్నారు. అకాల వర్షాలకు తడిసి మొలకలు వచ్చిన ధాన్యానికి ప్రభుత్వం స్థిరీకరణ నిధి నుంచి పరిహారం ఇస్తుందని చెప్పారు. తడిసిన ధాన్యాన్ని ఆర్‌బీకేల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నట్టు చెప్పారు. వాతావరణం అనుకూలించడంతో వారం రోజులుగా కొనుగోళ్లు వేగంగా జరుగుతున్నాయని, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారని వివరించారు క్వింటాళ్లు రూ.1530 ధర లభిస్తోందన్నారు.

ఇప్పటికే 30,200 మెట్రిక్ టన్నుల సేకరణ

గోపాలపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ప్రస్తుత రబీలో 51,400 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కాగా, ఇప్పటి వరకూ 30,200 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు ఎమ్మెల్యే తలారి చెప్పారు. కోయవలసిన పంట, రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం సుమారు 20 వేల మెట్రిక్ టన్నులు ఉంటుందన్నారు. మండలాల వారీగా దేవరపల్లిలో 9 వేలు, నల్లజర్లలో 7,700, గోపాలపురంలో 2500, ద్వారకాతిరుమలలో 5,500 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు చెప్పారు.నాలుగు మండలాల్లో 19,489 ఎకరాల్లో రబీలో వరి పంట వేసినట్టు ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం నిబంధనలను సడలించినట్టు చెప్పారు. గోనె సంచులు, ఎగుమతి, దిగుమతి ఖర్చులు, రవాణా చార్జీలను రైతులకు అందిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ పామ్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, యర్నగూడెం సర్పంచ్ బొంతా భరత్‌బాబు, వైఎస్సార్‌సీపీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కదలి హైమావతి, రైతులు పాల్గొన్నారు.



కృష్ణంపాలెం వద్ద రోడ్డుపై ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి



షేక్ సైదా మృతదేహం

కొవ్వూరు: ముందు వెళుతున్న లారీ ఆకస్మికంగా బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న మరో లారీ వెనుక నుంచి దానిని ఢీ కొట్టింది. పట్టణ శివారు గామన్ ఇండియా బ్రిడ్జి జంక్షన్ వద్ద మంగళవారం చోటుచేసుకున్న ఈ ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లా మునగాల మండలం నరసింహు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ షేక్ సైదా (44) మృతి చెందాడు. షేక్ సైదా వెనుక నుంచి ఢీ కొట్టిన లారీ డ్రైవర్. ఢీ కొట్టిన లారీ ముందుభాగంగా పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. దాంతో ఆ లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుని అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు.సైదా నడుపుతున్న లారీ సిమెంట్ లోడుతో కృష్ణా జిల్లా నుంచి కాకినాడ జిల్లా తుని వెళుతూ మార్గమధ్యలో ఈ ప్రమాదం బారిన పడింది. మృతుడి సోదరుడు షేక్ నాగూర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు కొవ్వూరు పట్టణ ఎస్సై బి.దుర్గాప్రసాద్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రైతులను ఇబ్బంది పెడితే క్రిమినల్ కేసులు

- రైస్ మిల్లర్లకు జాయింట్ కలెక్టర్ తేజ్‌భరత్ హెచ్చరిక

నిడదవోలు రూరల్: రబీ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులను ఇబ్బంది పెట్టే రైస్‌మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.తేజ్ భరత్ హెచ్చరించారు. సమిశ్రగూడెంలోని మండల పరిషత్ కార్యాలయంలో రైస్‌మిల్లుల నిర్వాహకులు, వ్యవసాయ, రెవెన్యూశాఖల అధికారులతో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై మంగళవారం ఆయన సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా జేసీ తేజ్‌భరత్ మాట్లాడుతూ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాన్ని పెంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. పురుషోత్తపల్లి సత్యసాయి రైస్‌మిల్లు నిర్వాహకులు రైతుల నుంచి తేమ, నూక శాతం పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేసినట్టు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. తీరు మార్చుకోకపోతే మిల్లును సీజ్ చేస్తామన్నారు. మరో రెండు రోజులు ఆఫ్‌లైన్‌లో ధాన్యాన్ని సేకరిస్తామని, రైతులంతా త్వరితగతిన గిట్టుబాటు ధరకే ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ ఎం.గంగరాజు, ఎంపీడీఓ టి.మూర్తిబాబు, ఏఓ జి.సత్యనారాయణ, పౌరసరఫరాల విభాగం డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్‌ఐ సత్యేంద్ర, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష జరుపుతున్న జాయింట్ కలెక్టర్ తేజ్‌భరత్

హత్య కేసులో నిందితుడి అరెస్ట్



పెరవలిలో పోలీస్ స్టేషన్‌లో వివరాలు తెలుపుతున్న సీఐ వెంకటేశ్వరరావు



భార్య, కుమార్తెతో సురేంద్ర (ఫైల్)

పెరవలి: సెల్‌ఫోన్‌కు ఈఎంఐ కట్టే విషయంలో తలెత్తిన వివాదంలో స్నేహితుడిని హత్య చేసి మృతదేహాన్ని తన ఇంటిలోనే పూడ్చి పెట్టిన కేసులో లాకవరపు పవన్‌కుమార్‌ను అరెస్ట్ చేసినట్టు సీఐ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. నిందితుడిని మంగళవారం కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్టు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. పెరవలి మండలం నడుపల్లికోట గ్రామానికి చెందిన మృతుడు కొడమంచిలి సురేంద్ర (25), లాకవరపు పవన్‌కుమార్ స్నేహితులు. సురేంద్ర స్నేహితుడికి ఈఎంఐలో సెల్‌ఫోన్ ఇప్పించాడు. రెండు వాయిదాలు కట్టిన తర్వాత సొమ్ము కట్టడం మానేశాడు. సురేంద్ర ఈ నెల 3వ తేదీన పవన్‌కుమార్ ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరగడంతో ఇనుపరాడ్డుతో తలపై బలంగా కొట్టడంతో సురేంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. ఇంటిలోనే గొయ్యి తీసి మృతదేహాన్ని పూడ్చిపెట్టాడు. మూడు రోజులకు దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 6వ తేదీన పోలీసులు, తహసీల్దార్ సమక్షంలో తవ్వకాలు జరిపి మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా జరిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి సురేంద్ర మృతికి కారణమైన పవన్‌కుమార్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్టు సీఐ తెలిపారు. వేగంగా కేసు దర్యాప్తు చేసిన ఎస్‌ఐ ఎం.సూర్య భగవాన్‌ను, సిబ్బందిని సీఐ వెంకటేశ్వరరావు అభినందించారు.

వైఎస్సార్ సీపీ నేత భవానీశంకర్ హత్య

- పాత కక్షలే కారణమంటున్న పోలీసులు
- నిందితుడి అరెస్ట్



బూరాడ భవానీశంకర్ (ఫైల్)

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): రాజమహేంద్రవరం సంజీవ్‌నగర్‌లో పాతకక్షల నేపథ్యంలో వైఎస్సార్ సీపీ నాయకుడు బూరాడ భవానీశంకర్(58) మంగళవారం హత్యకు గురయ్యారు. వివరాల్లోకెళితే...సీటీఆర్‌ఐ పనసచెట్టు సమీపంలోని సంజీవ్‌నగర్‌కు చెందిన బూరాడ భవానీశంకర్, అతని భార్య కృష్ణమాధురి ఒక వేడుకకు హాజరై తిరిగి 3.30: గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చారు. భవానీశంకర్ మేడపైన హాలులో కూర్చుని భోజనం చేస్తుండగా అదే ప్రాంతానికి చెందిన పీటా అజయ్ అక్కడకు వచ్చాడు. ఏదో మాట్లాడే పని ఉందని చెప్పాడు. సరే భోజనం చేసి కిందకు వస్తానని అతనితో చెప్పాడు. ఇంతలో భవానీశంకర్ భోజనం చేస్తుండగా అజయ్ పైకి వచ్చాడు. ఆ సమయంలో అజయ్ తన వెనుక దాచుకుని ఉన్న కత్తిని చూసి భవానీశంకర్ భార్య గట్టిగా కేకలు వేశారు. ఈ లోపు తనతో వెంట తెచ్చుకున్న కత్తిని తీసి కడుపులో మూడుసార్లు పొడిచి, పరారు అయ్యాడు. గాయాలపాలైన భవానీశంకర్‌ను వెంటనే ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతిచెందారు. విషయం తెలిసిన ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. హత్య జరిగిన వివరాలను కుటుంబ సభ్యులు, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అయితే ఈ హత్య పాత కక్షల నేపథ్యంలో జరిగి ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. హత్యకు గురైన భవానీశంకర్ వైఎస్సార్ సీపీ 44 వార్డు ఇన్‌చార్జిగా పనిచేస్తున్నారు. హత్యకు ఉపయోగించిన కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజ్ సేకరించిన పోలీసులు హత్య చేసింది అజయ్‌గా గుర్తించి అతనిని అరెస్టు చేశారు. మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ఫ్లిప్‌కార్ట్ లోకల్ స్టోరేజ్‌లో అగ్ని ప్రమాదం

రాజానగరం: రాజానగరంలోని ఫ్లిప్‌కార్ట్ లోకల్ స్టోరేజ్ పాయింట్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. భవనంతోపాటు సుమారు రూ.25 లక్షల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా. వివరాలిలావున్నాయి. రాజానగరంలో నూకాలమ్మ గుడి వద్ద ఉన్న ఒక భవంతిలో గ్రౌండ్ ఫ్లోర్‌ను అద్దెకు తీసుకుని లోకల్ స్టోరేజ్ పాయింట్ నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసిన పార్శిల్స్‌ని రాజానగరం పరిసరాలలోని లబ్ధిదారులకు సకాలంలో అందించేలా సంస్థ ఈ పాయింట్ ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో సోమవారం అర్ధరాత్రి లారీలో వచ్చిన పార్శిల్స్‌ని స్టోరేజ్ పాయింట్‌లో భద్రపరచి, సిబ్బంది ఇళ్లకు వెళ్లిపోయారు. వచ్చిన పార్శిల్స్‌ని బట్వాడాకు వీలుగా గ్రామాల వారీగా విభజించేందుకు తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో అక్కడకు వచ్చిన సిబ్బందిలో ఒకరైన గొంతిన సాయి స్టోరేజ్ పాయింట్ లోపలి నుంచి పొగలు రావడం చూసి, కేకలు వేశాడు. పైన నివాసం ఉంటున్న భవనం యజమానులతోపాటు పరిసరాల వారు కూడా అక్కడికి చేరుకున్నారు. మంటల వేడికి కాలిపోతున్న షట్టర్లు జాగ్రత్తగా ఓపెన్ చేసి చూస్తే లోపల భద్రపరచిన పార్శిల్స్‌తోపాటు కంప్యూటర్లు, రికార్డులన్నీ కాలిపోయాయి. ఆ మంటలు పై అంతస్తును తాకే సమయంలో విషయం తెలుసుకున్న అగ్నిమాపక దళం రాజమహేంద్రవరం నుంచి చేరుకుని, మంటలను ఆర్పి వేసింది. అప్పటికే జరగవలసిన నష్టం జరిగిపోయిందని గొంతిన సాయి స్థానిక పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్టుగా భావిస్తున్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనం సీజ్

తాళ్లపూడి: ఖమ్మం నుంచి కాకినాడ పోర్టుకు తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ప్రక్కిలంక వద్ద అధికారులు పట్టుకున్నారు. తాళ్లపూడి ఎస్సై కె.వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ప్రక్కిలంక మీదుగా ఒక వ్యాన్‌లో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్టు మండల సివిల్ సప్లయిస్ డీటీ సునీతకు సమాచారం రావడంతో పోలీసుల సహకారంతో వాహనాన్ని తనిఖీ చేయగా బియ్యం బయటపడినట్టు తెలిపారు. రూ.1,80,000 విలువ గల 50 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశామని ఎస్సై తెలిపారు. రేషన్ బియ్యాన్ని గోపాలపురం డిపోకు తరలించినట్టు చెప్పారు. కేసు నమోదు చేశామన్నారు.



ప్రక్కిలంక వద్ద స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

నేటి నుంచి బౌద్ధధమ్మ పీఠంలో ఆంగ్లం, గణితం ఉచిత శిక్షణ

ఉండ్రాజవరం: వేసవి సెలవుల్లో విద్యార్థుల కోసం స్థానిక బౌద్ధ ధమ్మ పీఠం-మైత్రేయ బుద్ధ విహారలో బుధవారం నుంచి ఇంగ్లిషు, గణితం ఫౌండేషన్ కోర్సు-2023 ప్రారంభిస్తున్నట్టు ఇక్కడి బౌద్ధ భిక్షువు బంతె అనాలియో మంగళవారం తెలిపారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకూ చదివే విద్యార్థులకు రోజూ ఉదయం 9 నుంచి 11 గంటల వరకూ ఇంగ్లిషు చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలపై శిక్షణ ఇస్తారన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్ నంబర్ 94400 41012లో సంప్రదించాలన్నారు.

ఫ్లెక్సీ ఏర్పాటుపై పోలీసుల విచారణ

తాళ్లపూడి: 'రహదారులు ప్రమాదకరం' అనే పేరుతో మండలంలోని రావూరుపాడులో జనసేన పార్టీ ఎంపీటీసీ సభ్యుడు వీరా హరిబాబు ఇటీవల ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదాస్పదంగా మారింది. హరిబాబును తాళ్లపూడి పోలీసులు మంగళవారం స్టేషన్‌కు పిలిచి 'ఫ్లెక్సీ అలా ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధం' అంటూ ప్రశ్నించారు. ఆయన వద్ద నుంచి వివరాలు సేకరించారు. ఈ క్రమంలో ఎంపీటీసీ సభ్యుడు హరిబాబుతో పాటు జనసేన పార్టీ మండల, నియోజకవర్గ నాయకులు కూడా పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చారు. సీఐ రమణ వచ్చిన వారితో మాట్లాడారు. ఫ్లెక్సీపై వివరాలు సేకరించడానికే హరిబాబును పిలిచినట్టు సీఐ తెలపడంతో సమస్య సద్దు మణిగింది. రోడ్డు సమస్యను వెలుగులోకి తేవడం తప్ప ఎలాంటి దురుద్దేశం లేదని, తమను ఇబ్బంది పెట్టే ప్రయత్నం తగదని జనసేన నాయకులు పోలీసులకు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, జనసేన మండల శాఖ అధ్యక్షుడు గంటా కృష్ణ, నాయకుడు మారిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సికింద్రాబాద్ జిల్లా జడ్జికి సత్కారం

నిడదవోలు: సికింద్రాబాద్ మెట్రో పాలిటన్ సెషన్స్ జిల్లా కోర్టు జడ్జి మత్తి జాన్సన్ తన స్వస్థలమైన నిడదవోలు వచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు న్యాయవాదులు మంగళవారం స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని సత్కరించారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రవికుమార్, జువ్వల రాంబాబు, నక్కా వెంకటేశ్వర్లు, మర్తి అర్జునుడు, ఎంఎస్‌ఆర్ ప్రసాద్, పచ్చిగోళ్ళ సూర్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల ధర్నా

నిడదవోలు: అకాల వర్షాలకు పంట మునిగింది. రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద మంగళవారం టీడీపీ పట్టణ కార్యవర్గం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దారు ఎం. గంగరాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ శాఖ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు, నాయకులు వెలగన సూర్యారావు, తిరుపతి సత్యనారాయణ, కారింకి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెరవలి: తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతూ పెరవలి తహసీల్దార్ కార్యాలయం వద్ద టీడీపీ శ్రేణులు ధర్నా చేశాయి. ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అత్తికాల కృష్ణమ్మ, పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు కంటిపూడి సూర్యనారాయణ ఆధ్వర్యంలో అనంతరం మంగళవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ టి.రాజరాజేశ్వరికి అందించారు.

జాతర తేదీ వివాదంపై ఎస్‌ఐ హెచ్చరిక

గోపాలపురం: మండలంలోని పెద్దాపురంలో కొలువైన రేగులమ్మ వారి జాతర నిర్వహణ విషయమై రెండు వర్గాల వారు వేర్వేరుగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వివాదాస్పదం అయ్యాయి. మే 31 నుంచి రేగులమ్మ జాతర మహోత్సవాలు ప్రారంభం అవుతాయంటూ అమ్మవారి గుడి వద్ద తొలుత ఓ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. తమతో సంప్రదించకుండా జాతర నిర్వహణ తేదీలను ఎలా ప్రకటిస్తారంటూ రేగులమ్మ పుట్టింటి, అత్తింటి వారిగా వ్యవహరిస్తున్న వారి వాదన. దాంతో వారు 'కొన్ని అనివార్య కారణాల వల్ల జాతర వాయిదా వేయబడినది' అంటూ గుడి వద్ద మరో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అంతేగాకుండా ఈ వ్యవహారంపై వారు గోపాలపురం పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో గోపాలపురం ఎస్‌ఐ కె.రామకృష్ణ మంగళవారం పెద్దాపురం గ్రామం వెళ్లి హెచ్చరికలు జారీ చేశారు. జాతర నిర్వహణ పేరుతో గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.



పెద్దాపురంలోని రేగులమ్మ ఆలయం వద్ద ఇరువర్గాలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank of India

రీజనల్ ఆఫీస్, కె.కె.ఎస్ కాంప్లెక్స్, ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా, ఫోన్ నెం.08812-230938/ 233227

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింది యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు తనఖా పెట్టిన దిగువ తెలిపిన ఆస్తులను అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినవి. ... "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే" "ఉన్నది ఉన్నట్లుగానే స్థితిలో" "ఏదైనా సరే" పద్ధతిలో విక్రయించబడుచున్నవి. ... 25.05.2023 తేదీన వెబ్‌సైట్ M/s.MSTC, Portal for E-Auction www.mstcecommerce.com ఆన్‌లైన్‌లో ఇ-వేలం ద్వారా విక్రయించబడును.

క్ర. సం.	వివరాలు
	దూబచర్ల బ్రాంచ్, ఫోన్ నెం.: 08818-271232
1.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1. శ్రీ మాకేలి నాగ శ్రీనివాసరావు, తండ్రి : మాకేలి సత్యనారాయణ, డోర్ నెం.7-120, గొల్లగూడెం గ్రామం, ఉంగుటూరు మండలం, ప.గో.జిల్లా-534112. 2. శ్రీ లంకా వీర వెంకట సుబ్రహ్మణ్యం, తండ్రి : సీతా రామయ్య, గుడుపల్లి గ్రామం, ... మండలం, ప.గో. జిల్లా-534112. బకాయి మొత్తం: రూ.12,94,882.93 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.1 : ఆం.ప్ర-534406, ప.గో.జిల్లా, ఉంగుటూరు మండలం, గొల్లగూడెం గ్రామం, డి.నెం.7-120, ఆర్ ఎస్ నెం.791/2బి లో 114 చ.గ.ల విస్తీర్ణం గల భూమి మరియు నివాస భవనం యావత్తు ఆస్తినకు హద్దులు : ఉత్తరం : 36 అ.ల రోడ్డు, తూర్పు : ముళ్ళపూడి రాంబాబు గారి 30 అ.ల స్థలం, దక్షిణం : దాసరి మునేశ్వరరావు గారి 33 అ.ల స్థలం, పడమర : దాసరి మునేశ్వరరావు గారి 29.6 అ.ల స్థలం.
	రిజర్వు ధర : రూ.11,00,000/- ధరావత్తు (10%) : రూ.1,10,000/-
	ఆస్తి నెం.2 : ఆం.ప్ర-534406, ప.గో.జిల్లా, ఉంగుటూరు మండలం, గొల్లగూడెం గ్రామం, డి.నెం.7-120, ఆర్ ఎస్ నెం.791/2బి లో 75 చ.గ.ల విస్తీర్ణం గల భూమి మరియు నివాస భవనం యావత్తు ఆస్తినకు హద్దులు : ఉత్తరం : కాసాని వీర్రాజు గారి ఇంటి స్థలం, తూర్పు : గన్నమని మాణిక్యం గారి స్థలం, దక్షిణం : రోడ్డు, పడమర : రోడ్డు.
	రిజర్వు ధర : రూ.6,12,000/- ధరావత్తు (10%) : రూ.61,200/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.19681198005000 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దూబచర్ల బ్రాంచ్. IFSC Code UBIN0819689
	ఏలూరు మెయిన్ బ్రాంచ్, ఫోన్ నెం.: 08812-252038
2.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ గ్రంధి సుదర్శనరావు, షాపు నెం.17, పవర్‌పేట, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534001. 2) శ్రీ గ్రంధి సుదర్శనరావు, తండ్రి : లేటు వెంకటేశ్వర రావు, డి.నెం.7బి-4-1-1, సంతాన వేణుగోపాలస్వామి టెంపుల్ దగ్గర, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534001. 3) శ్రీ గ్రంధి సుబ్బారావు (హామీదారు), తండ్రి : శ్రీ వెంకటేశ్వర రావు, డి.నెం.7బి-4-1-1, తూర్పు వీధి, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534001. 4) మెస్సర్స్ శ్రీ మణికంఠ జనరల్‌స్టోర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ గ్రంధి అవినాష్, షాపు నెం.10, పవర్‌పేట, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534001. 5) శ్రీ గ్రంధి అవినాష్, తండ్రి : శ్రీ గ్రంధి సుదర్శనరావు, డి.నెం.7బి-4-1-1, సంతాన వేణుగోపాలస్వామి టెంపుల్ దగ్గర, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534001. 6) శ్రీ గ్రంధి సుదర్శనరావు (హామీదారు), తండ్రి : లేటు వెంకటేశ్వర రావు, డి.నెం.7బి-4-1-1, సంతాన వేణుగోపాలస్వామి టెంపుల్ దగ్గర, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా - 534001. బకాయి మొత్తం : మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్ : రూ.3,65,984.49 పై. + మెస్సర్స్ శ్రీ మణికంఠ జనరల్ స్టోర్స్ : రూ.5,48,039.19 పై. మొత్తం కలిపి : రూ.9,14,023.68 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : ఏలూరు, తూర్పు వీధి, ... ఆర్.యస్.నెం.1083, డోర్ నెం.7బి-4-1/2 లోని 92.00 చ.గ.ల విస్తీర్ణంలో గల రెసిడెన్షియల్ ఆర్‌సి భవనము శ్రీ గ్రంధి సుదర్శన రావు, తండ్రి : వెంకటేశ్వర రావు గారికి రిజిస్టర్డు పార్టిషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.4353/1997, తేది.19-07-1997 ప్రకారం చెందినది. ఆస్తికి హద్దులు : తూర్పు : పంచాయితీ వీధి, దక్షిణం : కామిరెడ్డి ధర్మరాజు గారి స్థలము, పడమర : పంచాయితీ వీధి, ఉత్తరం : పంచాయితీ సిసి రోడ్డు.
	రిజర్వు ధర : రూ.28,00,000/- ధరావత్తు (10%) : రూ.2,80,000/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.012311980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏలూరు మెయిన్ బ్రాంచ్., IFSC Code UBIN0801232
	తాళ్ళపూడి బ్రాంచ్, ఫోన్ నెం.: 08813-282245
3.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ పోలిశెట్టి సుబ్బారావు (శ్రీమతి పోలిశెట్టి నాగలక్ష్మి గారి చట్టరీత్యా వారసురాలు), తండ్రి : శేషారావు, 4-147, వేగేశ్వరపురం, తాళ్ళపూడి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534341. 2) శ్రీ పోలిశెట్టి సతీష్, (శ్రీమతి పోలిశెట్టి నాగలక్ష్మి గారి చట్టరీత్యా వారసుడు), తండ్రి : సుబ్బారావు, 4-147, వేగేశ్వరపురం, తాళ్ళపూడి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534341. 3) శ్రీ ఇంటి వీర్రాజు, తండ్రి : వెంకటరావు, వేగేశ్వరపురం, తాళ్ళపూడి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534341. బకాయి మొత్తం : రూ.5,45,060.98 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, తాళ్ళపూడి మండలం, వేగేశ్వరపురం గ్రామం, సమీప డోర్ నెం.4-147, ఆర్.యస్.నెం.292/1సి లోని 194 చ.గ.ల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ భూమి మరియు భవనము పోలిశెట్టి నాగలక్ష్మి గారికి చెందినది. ఆస్తినకు హద్దులు : ఉత్తరం : 45"-పోలిశెట్టి రాంబాబు గారి స్థలము, దక్షిణం : 44"-పంచాయితీ రోడ్డు, తూర్పు : 39.3"-ఎ.నారాయణ స్వామి గారి ఇల్లు & స్థలము, పడమర : 39" పంచాయితీ రోడ్డు.
	రిజర్వు ధర : రూ.17,33,400/- ధరావత్తు (10%) : రూ.1,73,340/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.055311980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాళ్ళపూడి బ్రాంచ్., IFSC Code UBIN0805530
	జంగారెడ్డిగూడెం బ్రాంచ్, ఫోన్ నెం. : 08821-225235
4.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీమతి పరిమి రమాదేవి, ఇంటి నెం.12-132, శిఖమణి చర్చ్, ఆటోనగర్, ఏలూరు రోడ్, జంగారెడ్డిగూడెం, ప.గో.జిల్లా. 2) శ్రీమతి పరిమి లక్ష్మి వెంకట శ్రీలాస్య (లేటు శ్రీ పరిమి విజయ్‌కుమార్ గారికి చట్టరీత్యా వారసురాలు), ఇంటి నెం.12-132, శిఖమణి చర్చ్, ఆటోనగర్, ఏలూరు రోడ్, జంగారెడ్డిగూడెం, ప.గో.జిల్లా. 3) శ్రీమతి పరిమి మౌనిక శ్రీ రంజని (లేటు శ్రీ పరిమి విజయ్‌కుమార్ గారికి చట్టరీత్యా వారసురాలు), ఇంటి నెం.12-132, శిఖమణి చర్చ్, ఆటోనగర్, ఏలూరు రోడ్, జంగారెడ్డిగూడెం, ప.గో.జిల్లా. 4) శ్రీ వాడపల్లి శివాజీ గణేష్, తండ్రి : పెద్ద సోమన్న, నెం.6-108, ... కొయ్యలగూడెం మండలం, ప.గో.జిల్లా. బకాయి మొత్తం : రూ.6,17,464/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా-534447, జంగారెడ్డిగూడెం టౌన్ మరియు మున్సిపాలిటీ, అంజనేయ హోమ్స్ నందు 53.00 చ.గ.ల అవిభాజ్యపు వాటా, 639.00 చ.అ.ల విస్తీర్ణంలో ... అంతస్తు లోని శ్రీమతి పరిమి రమాదేవి గారికి చెందిన రెసిడెన్షియల్ ఫ్లాటు నెం.యస్-13 యావదాస్తి. స్థలమునకు హద్దులు : ఉత్తరం : 20 అ.ల రోడ్డు, దక్షిణం : వి.వి.రాజశేఖర్, ముండ్ర వాసవి గార్ల స్థలము, తూర్పు : 30 అడుగుల రోడ్డు, పడమర : 30 అ.లు రోడ్డు. ఫ్లాటునకు హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్.
	రిజర్వు ధర : రూ. 12,15,000/- ధరావత్తు (10%) : రూ.1,21,500/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.025911980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జంగారెడ్డిగూడెం బ్రాంచ్, IFSC Code UBIN0802590
	పూళ్ళ బ్రాంచ్, ఫోన్ నెం.: 08829-282211
5.	ఋణగ్రహీతల పేరు : 1. మెస్సర్స్ సిరి శ్రీనివాస ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ కలిదిండి లక్ష్మీనారాయణ రాజు, డోర్ నెం.669/2బి1, సీతారామపురం రోడ్డు, ఉంగుటూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534411. 2. శ్రీ కలిదిండి లక్ష్మీనారాయణ రాజు, డోర్ నెం.669/2బి1, సీతారామపురం రోడ్డు, ఉంగుటూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534411. 3. శ్రీమతి భూపతిరాజు చంద్ర కళావతి (హామీదారు), భర్త : సత్యనారాయణ రాజు, డోర్ నెం.27-17-56/11ఏ, ... భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534201. 4. శ్రీ చెరుకువాడ అప్పల రామకృష్ణవర్మ (హామీదారు), తండ్రి : అప్పల రాజు, డోర్ నెం.4-50-3/1, చెరుకువాడ వారి వీధి, సత్యసాయి మందిరం దగ్గర, సుబ్బారావుపేట, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534101. 5. శ్రీమతి చెరుకువాడ లక్ష్మి (హామీదారు), భర్త : సి.హెచ్. అప్పల రామకృష్ణవర్మ, డోర్ నెం.1-50-3/1, చెరుకువాడ వారి వీధి, సత్యసాయి మందిరం దగ్గర, సుబ్బారావుపేట, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534101. 6. శ్రీ మంతెన వీర వెంకట సత్యనారాయణ రాజు (హామీదారు), తండ్రి : మంతెన వెంకట రామరాజు, ఇంటి నెం.1-49-26/1, ఏరోడ్రోమ్ రోడ్, సత్యం డిపార్ట్‌మెంటల్ స్టోర్ ప్రక్కన, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534101. 7. శ్రీమతి కలిదిండి పద్మజ, (హామీదారు), భర్త : కె.లక్ష్మీనారాయణ రాజు, డోర్ నెం.2-120, ... రోడ్డు, ఉంగుటూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534411. బకాయి మొత్తం : రూ.7,02,94,331.83 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తుల వివరములు ఆస్తి నెం.1: ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, వెంకట్రామన్నగూడెం గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం. 7/2ఎ, 8/2ఎ, ఫ్లాట్ నెం.48 లో 384 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ నివాస/రూరల్ భూమి యావత్తు ఆస్తి శ్రీ చెరుకువాడ అప్పల రామకృష్ణ వర్మ, తండ్రి : అప్పలరాజు గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : 40 అ.ల వెడల్పు రోడ్, పడమర: ఫ్లాట్ నెం.41 లో స్థలం, ఉత్తరం : కె పుష్పవతి గారి భూమి, దక్షిణం : ఫ్లాట్ నెం.47 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.4,82,000/- ధరావత్తు (10%) : రూ.48,200/-
	ఆస్తి నెం.2 : ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, వెంకట్రామన్నగూడెం గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం. 7/2ఎ, 8/2ఎ, ఫ్లాట్ నెం.51 లో 266.88 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ నివాస/రూరల్ భూమి యావత్తు ఆస్తి శ్రీ చెరుకువాడ అప్పల రామకృష్ణ వర్మ, తండ్రి : అప్పలరాజు గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : ఎ వెంకటరావు గారి గార్డెన్ మరియు ఇతరులు, పడమర : 33 అ.ల వెడల్పు రోడ్, ఉత్తరం : ఫ్లాట్ నెం.50 లో స్థలం, దక్షిణం : ఫ్లాట్ నెం.52 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.4,53,000/- ధరావత్తు (10%) : రూ.45,300/-
	ఆస్తి నెం.3 : ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, వెంకట్రామన్నగూడెం గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం. 7/2ఎ, 8/2ఎ, ఫ్లాట్ నెం.03 లో 562.55 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ నివాస/రూరల్ భూమి యావత్తు ఆస్తి శ్రీ చెరుకువాడ అప్పల రామకృష్ణ వర్మ, తండ్రి : అప్పలరాజు గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.6 లో స్థలం, పడమర : తాడేపల్లిగూడెం నుండి తెలికిచెర్ల రోడ్, ఉత్తరం : ఫ్లాట్ నెం.2 & 7 లో స్థలం, దక్షిణం : ఫ్లాట్ నెం.4 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.9,56,000/- ధరావత్తు (10%) : రూ.95,600/-
	ఆస్తి నెం.4 : ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, వెంకట్రామన్నగూడెం గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.7/2ఎ, 8/2ఎ, ఫ్లాట్ నెం.49 లో 642.11 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ నివాస/రూరల్ భూమి యావత్తు ఆస్తి శ్రీ చెరుకువాడ అప్పల రామకృష్ణ వర్మ, తండ్రి : అప్పలరాజు గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : ఎ వెంకటరావు గారి గార్డెన్ మరియు ఇతరులు పడమర : 33 అ.ల వెడల్పు రోడ్ ఉత్తరం : 40 అ.ల వెడల్పు రోడ్, దక్షిణం : ఫ్లాట్ నెం.50 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.9,21,000/- ధరావత్తు (10%) : రూ.92,100/-
	ఆస్తి నెం.5 : ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, వెంకట్రామన్నగూడెం గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.7/2ఎ, 8/2ఎ, ఫ్లాట్ నెం.52 లో 228.88 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ నివాస/రూరల్ భూమి యావత్తు ఆస్తి శ్రీ చెరుకువాడ అప్పల రామకృష్ణ వర్మ, తండ్రి : అప్పలరాజు గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : ఎ వెంకటరావు గారి గార్డెన్ మరియు ఇతరులు పడమర : 33 అ.ల వెడల్పు రోడ్ ఉత్తరం : ఫ్లాట్ నెం.51 లో స్థలం, దక్షిణం : బి పూర్ణ మర్ల గారి భూమి.
	రిజర్వు ధర : రూ.3,78,000/- ధరావత్తు (10%) : రూ.37,800/-
	ఆస్తి నెం.6 : ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, కుంచనపల్లి గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.309/1, ఫ్లాట్ నెం.77 లో 283.33 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ నివాస/రూరల్ భూమి యావత్తు ఆస్తి శ్రీమతి చెరుకువాడ లక్ష్మి, భర్త : అప్పల రామకృష్ణ వర్మ గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.78 లో స్థలం పడమర: ఫ్లాట్ నెం.76, ఉత్తరం : ఫ్లాట్ నెం.76, దక్షిణం : 44 అ.ల వెడల్పు రోడ్.
	రిజర్వు ధర : రూ.5,57,000/- ధరావత్తు (10%) : రూ.55,700/-
	ఆస్తి నెం.7 : ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, కుంచనపల్లి గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం. 309/1, ఫ్లాట్ నెం.102 లో 260 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ నివాస/రూరల్ భూమి యావత్తు ఆస్తి శ్రీమతి చెరుకువాడ లక్ష్మి, భర్త : అప్పల రామకృష్ణ వర్మ గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : ఇతరుల భూమి, పడమర: ఫ్లాట్ నెం.101 లో స్థలం, ఉత్తరం : 40 అ.ల వెడల్పు రోడ్, దక్షిణం : ఫ్లాట్ నెం.103 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.5,72,000/- ధరావత్తు (10%) : రూ.57,200/-
	ఆస్తి నెం.8 : ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, వెంకట్రామన్నగూడెం గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం. 7/2ఎ, 8/2ఎ, ఫ్లాట్ నెం.53 లో 343.22 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ నివాస/రూరల్ భూమి యావత్తు ఆస్తి శ్రీ చెరుకువాడ అప్పల రామకృష్ణ వర్మ, తండ్రి : అప్పలరాజు గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : 33 అ.ల వెడల్పు రోడ్, పడమర : ఫ్లాట్ నెం.58 లో స్థలం, ఉత్తరం : ఫ్లాట్ నెం.56 లో స్థలం, దక్షిణం : ఫ్లాట్ నెం.64 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.5,81,000/- ధరావత్తు (10%) : రూ.58,100/-
	ఆస్తి నెం.9 : ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, వెంకట్రామన్నగూడెం గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.7/2ఎ, 8/2ఎ, ఫ్లాట్ నెం.41 లో 272.22 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ నివాస/రూరల్ భూమి యావత్తు ఆస్తి శ్రీ చెరుకువాడ అప్పల రామకృష్ణ వర్మ, తండ్రి : అప్పలరాజు గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.48 లో స్థలం, పడమర : 33 అ.ల వెడల్పు రోడ్, ఉత్తరం : కొటూరు పుష్పవతి గారి భూమి, దక్షిణం : ఫ్లాట్ నెం.42 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.4,62,000/- ధరావత్తు (10%) : రూ.46,200/-
	ఆస్తి నెం.10 : ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, వెంకట్రామన్నగూడెం గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.7/2ఎ, 8/2ఎ, ఫ్లాట్ నెం.42 లో 311.11 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ నివాస/రూరల్ భూమి యావత్తు ఆస్తి శ్రీ చెరుకువాడ అప్పల రామకృష్ణ వర్మ, తండ్రి : అప్పలరాజు గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.47 లో స్థలం, పడమర : 33 అ.ల వెడల్పు రోడ్, ఉత్తరం : ఫ్లాట్ నెం.41 లో స్థలం, దక్షిణం : ఫ్లాట్ నెం.43 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.5,28,000/- ధరావత్తు (10%) : రూ.52,800/-
	ఆస్తి నెం.11 : ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, వెంకట్రామన్నగూడెం గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.7/2ఎ, 8/2ఎ, ఫ్లాట్ నెం.47 లో 324.80 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ నివాస/రూరల్ భూమి యావత్తు ఆస్తి శ్రీ చెరుకువాడ అప్పల రామకృష్ణ వర్మ, తండ్రి : అప్పలరాజు గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : 40 అ.ల వెడల్పు రోడ్, పడమర : ఫ్లాట్ నెం.52 లో స్థలం, ఉత్తరం : ఫ్లాట్ నెం.48 లో స్థలం, దక్షిణం : ఫ్లాట్ నెం.46 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.5,52,000/- ధరావత్తు (10%) : రూ.55,200/-
	ఆస్తి నెం.12 : ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, వెంకట్రామన్నగూడెం గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.7/2ఎ, 8/2ఎ, ఫ్లాట్ నెం.02 లో 582 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ నివాస/రూరల్ భూమి యావత్తు ఆస్తి శ్రీ మంతెన వీర వెంకట సత్యనారాయణ రాజు, తండ్రి : వెంకట రమణ రాజు గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.7 లో స్థలం, పడమర : తాడేపల్లిగూడెం నుండి తెలికిచెర్ల రోడ్, ఉత్తరం : ఫ్లాట్ నెం.1 లో స్థలం, దక్షిణం : ఫ్లాట్ నెం.3 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.9,89,000/- ధరావత్తు (10%) : రూ.98,900/-
	ఆస్తి నెం.13 : ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, వెంకట్రామన్నగూడెం గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.7/2ఎ, 8/2ఎ, ఫ్లాట్ నెం.40 లో 435.56 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ నివాస/రూరల్ భూమి యావత్తు ఆస్తి శ్రీ మంతెన వీర వెంకట సత్యనారాయణ రాజు, తండ్రి : వెంకట రమణ రాజు గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : 33 అ.ల వెడల్పు రోడ్, పడమర : ఫ్లాట్ నెం.33 లో స్థలం, ఉత్తరం : కొటూరు పుష్పవతి గారి భూమి, దక్షిణం : ఫ్లాట్ నెం.39 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.7,40,000/- ధరావత్తు (10%) : రూ.74,000/-
	ఆస్తి నెం.14 : ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, వెంకట్రామన్నగూడెం గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.7/2ఎ, 8/2ఎ, ఫ్లాట్ నెం.07 లో 497.77 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ నివాస/రూరల్ భూమి యావత్తు ఆస్తి శ్రీ మంతెన వీర వెంకట సత్యనారాయణ రాజు, తండ్రి : వెంకట రమణ రాజు గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : 33 అ.ల వెడల్పు రోడ్, పడమర : ఫ్లాట్ నెం.2 లో స్థలం, ఉత్తరం : ఫ్లాట్ నెం.8 లో స్థలం, దక్షిణం : ఫ్లాట్ నెం.3 & 6 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.8,46,000/- ధరావత్తు (10%) : రూ.84,600/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.329601980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పూళ్ళ బ్రాంచ్ - UBIN0532967
	భీమడోలు బ్రాంచ్, ఫోన్ నెం.:08829-222228
6.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ వెజ్జు అప్పారావు, తండ్రి: సాంబశివరావు, రామాలయం దగ్గర, బ్లాక్ నెం.9, పాతూరు, సూరప్పగూడెం శివారు, పశ్చిమ గోదావరి జిల్లా. 2) శ్రీమతి వెజ్జు వరలక్ష్మి, భర్త: వెజ్జు అప్పారావు, రామాలయం దగ్గర, బ్లాక్ నెం.9, పాతూరు, సూరప్పగూడెం శివారు, పశ్చిమ గోదావరి జిల్లా. 3) శ్రీ వాడపల్లి రాంబాబు, తండ్రి: మస్తాన్ రావు, పాతూరు, భీమడోలు, పశ్చిమ గోదావరి జిల్లా. బకాయిమొత్తం: రూ.19,17,864/- పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర, పశ్చిమ గోదావరి జిల్లా, భీమడోలు మండలం, సూరప్పగూడెం పంచాయితీ, పాతూరు గ్రామం, గణేష్ గుడి దగ్గర, డోర్ నెం.4-68, ఆర్.ఎస్.నెం. 183/6 లోని 200 చ.గ.ల విస్తీర్ణంలో గల ఇంటి స్థలము మరియు ... ఆస్తినకు హద్దులు: ఉత్తరం: పంచాయితీ రోడ్, దక్షిణం: శ్రీ ... సుబ్బారావు గారి స్థలము, తూర్పు: శ్రీమతి వాడపల్లి విమల గారి స్థలము, పడమర: కాకి సూర్యారావు & ఇతరుల స్థలము. (భీమడోలు ఎస్ఆర్ఓ లోని అమ్మకపు దస్తావేజు నెం. 3427/20-10-2003 ప్రకారం ఆస్తి వివరము)
	రిజర్వు ధర : రూ.10,15,000/- ధరావత్తు (10%) : రూ.1,01,500/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం..004511980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమడోలు బ్రాంచ్. IFSC Code: UBIN0800457
	కొయ్యలగూడెం బ్రాంచ్, ఫోన్ నెం.: 08821-236265
7.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ దాసరి యేసుబాబు, తండ్రి : అంజనేయులు, నివాసం రాజవరం గ్రామం, కొయ్యలగూడెం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. 2) శ్రీ దాసరి వెంకట వి యస్ మూర్తి, తండ్రి : అంజనేయులు, నివాసం : రాజవరం గ్రామం, కొయ్యలగూడెం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. బకాయి మొత్తం : రూ.7,69,316/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, కొయ్యలగూడెం మండలం, రాజవరం గ్రామం & పంచాయితీ యస్.సి.కాలనీ, రావిచెట్టు దగ్గర, పాత డోర్ నెం.8-15, డోర్ నెం. 4-165 లోని డాక్యుమెంట్ ప్రకారం 324 చ.గ.లు భూమి విస్తీర్ణంతో రెసిడెన్షియల్ భవనము యావదాస్తినకు హద్దులు : ఉత్తరం : డోర్ నెం.4-164 లోని పెంకుటిల్లు, దక్షిణం : రోడ్డు, తూర్పు : రోడ్డు, పడమర : పి.రాములు గారి పెంకుటిల్లు.
	రిజర్వు ధర : రూ.7,81,000/- ధరావత్తు (10%) : రూ.78,100/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.082411980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొయ్యలగూడెం బ్రాంచ్, IFSC Code UBIN0808245
	ప్రగడవరం బ్రాంచ్, ఫోన్ నెం.: 08823-274221
8.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ గొర్ల సత్యవతి (గొర్ల సర్వారెడ్డి గారికి చట్టరీత్యా వారసురాలు), భర్త : గొర్ల సర్వారెడ్డి, ఇంటి నెం.7-63, ప్రగడవరం గ్రామం, చింతలపూడి మండలం, ప.గో.జిల్లా., 2) శ్రీ గొర్ల శ్రీనివాస రెడ్డి, (గొర్ల సర్వారెడ్డి గారికి చట్టరీత్యా వారసులు), తండ్రి : గొర్ల సర్వారెడ్డి, ఇంటి నెం.7-63, ప్రగడవరం గ్రామం, చింతలపూడి మండలం, ప.గో.జిల్లా., 3) శ్రీ ముక్కల వరప్రసాద్ రెడ్డి, తండ్రి : కృష్ణారెడ్డి, ప్రగడవరం గ్రామం, చింతలపూడి మండలం, ప.గో.జిల్లా. బకాయి మొత్తం : రూ.13,71,240.40 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి మండలం, ప్రగడవరం గ్రామం, ప్రకాష్‌నగర్, ఆర్.యస్.నెం.431-2 లోని ఎ.0.20 సెంట్లు లేదా 968 చ.గ.లు (ఎ.0.49 సెంట్లలోని) రెసిడెన్షియల్ భూమి మరియు భవనమునకు గొర్ల సర్వారెడ్డి గారు యజమాని. (గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్‌లతో గల ఆర్‌సిసి రూఫ్). హద్దులు : ఉత్తరం : తాళ్ళూరి రామచంద్రారెడ్డి గారి భూమి, దక్షిణం : 6 లింకులు వెడల్పు ఉమ్మడి భూమి, తూర్పు : 4 గజముల దారి, పడమర : 6 లింకులు వెడల్పు ఉమ్మడి భూమి.
	రిజర్వు ధర: రూ. 53,10,000/- ధరావత్తు (10%): రూ.5,31,000/-
9.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ పొట్లూరి సత్యనారాయణ, తండ్రి : బాబూరావు, ఫ్లాటు నెం.401, 3వ అంతస్థు, శ్రీనివాస ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, మారుతీనగర్, చింతలపూడి, ప.గో.జిల్లా, 2) శ్రీ ఆచంట జనార్ధన రావు, తండ్రి : వెంకటరామయ్య, కొవ్వూరు గూడెం, చింతలపూడి, ప.గో.జిల్లా. బకాయి మొత్తం : రూ.5,14,770.72 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : ప.గో.జిల్లా, చింతలపూడి, మారుతినగర్, ఆర్.యస్.నెం.782/1, డి.నెం.17-61, శ్రీనివాస ఎన్‌క్లేవ్ నందలి రెసిడెన్షియల్ ఫ్లాటు నెం.401 యావదాస్తి పొట్లూరి సత్యనారాయణ పేరున కలదు. స్థలమునకు హద్దులు : ఉత్తరం : 72 అ.లు రోడ్డు, దక్షిణం : 72 అ.లు రోడ్డు, తూర్పు : 67 అ.లు రోడ్డు, పడమర : చిక్కాల నాగేశ్వర రావు గారి స్థలము. ఫ్లాటునకు హద్దులు : ఉత్తరం : చిక్కాల సుధాకర్ రావు గారి ఫ్లాటు నెం.402, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : కామన్ కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై
	రిజర్వు ధర: రూ.16,20,000/- ధరావత్తు (10%): రూ.1,62,000/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.041311980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రగడవరం బ్రాంచ్, IFSC Code UBIN0804134
	పెంటపాడు బ్రాంచ్, ఫోన్ నెం.: 08818-222040
10.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ వానపల్లి శ్రీనివాస రవి, కేరాఫ్ సాయి వానపల్లి రెసిడెన్సీ, సూర్యోదయ నగర్, పింపలవాడి, షిర్డీ, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర-423109. 2) శ్రీమతి వానపల్లి పుష్పలత, భర్త : శ్రీ వానపల్లి శ్రీనివాస రవి, కేరాఫ్ సాయి వానపల్లి రెసిడెన్సీ, సూర్యోదయ నగర్, పింపలవాడి, షిర్డీ, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర-423109. బకాయి మొత్తం : రూ.21,38,742.58 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, పెంటపాడు సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ పరిధిలోని సర్వే నెం.325 లో సమీప డి.నెం.2-113 వద్ద 721 చ.గ.లు విస్తీర్ణం గల మీనవల్లూరు గ్రామం వాస్తవ్యులు అయిన వానపల్లి శ్రీనివాస రవి గారి పేరున గల యావదాస్తి. హద్దులు : ఐటమ్ నెం.1 : ఆర్.యస్.నెం.325 లోని 721 చ.గ.లలో 662 చ.గ.లు విస్తీర్ణంనకు హద్దులు : ఉత్తరం : గుబ్బల సాయిబాబా మొదలగునవారు, తూర్పు : ఐటమ్ నెం.3 మొదలగునవి, దక్షిణం : నిల్ల సుబ్బారావు మొదలగునవారు, పడమర : కోడి చంద్రరావు. ఐటమ్ నెం.2 : ఆర్.యస్.నెం.325 లోని 721 చ.గ.లలో 35 చ.గ.లు విస్తీర్ణంనకు హద్దులు : ఉత్తరం : నిల్ల సుబ్బారావు, తూర్పు : లేన్, దక్షిణం : నిల్ల సుబ్బారావు మొదలగునవారు, పడమర : ఐటమ్ నెం.1. ఐటమ్ నెం.3 : ఆర్.యస్.నెం.325 లోని 721 చ.గ.లలో 24 చ.గ.లు విస్తీర్ణంనకు హద్దులు : ఉత్తరం : ఐటమ్ నెం.1, తూర్పు : బాదంపూడి రాముం, దక్షిణం : మానపల్లి సోమరాజు మొదలగునవారి గోడ, పడమర : లేన్.
	రిజర్వు ధర : రూ.60,20,000/- ధరావత్తు (10%) : రూ.6,02,000/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.045411980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెంటపాడు బ్రాంచ్. IFSC Code UBIN0804541

ఇ-వేలం తేది & సమయం : 25.05.2023 తేదీన మధ్యాహ్నం 2.00 గం.నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు

వేలం ముగిసే ముందు చివరి 10 ని.ల వ్యవధిలో వేలం వేయబడితే ఇ-వేలం యొక్క ముగింపు సమయం ప్రతి 10 ని.లకు పొడిగించబడుతుంది.

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది & సమయము : తేది.24-05-2023, సాయంత్రం గం.4-00 ల వరకు

అత్యధిక బిడ్ మొత్తము పై బిడ్ పెంపుదల మొత్తము రూ.10,000/- అధికముగా ఉండవలెను. | బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తులపై బాకీల్లో గల వివరములు : తెలిసినంత వరకు ఏమిలేవు

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనలు కొరకు దయచేసి https://ibapi.in లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల ఉమ్మడి ఫ్లాట్ ఫారం) మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 09-05-2023, ప్రదేశం : ఏలూరు — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా